



# మనం

MANAM

చిత్తూరు । తిరుపతి

శుక్రవారం 19 జూన్ 2026

4 పేజీలు





## 962 మార్కులతో కలికిరి మండలంలో ప్రథమ స్థానం సాధించిన తేజస్విని



కలికిరి, జూన్ 18: మనం న్యూస్ :ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో కలికిరి మండలానికి చెందిన రగిరెడ్డిపల్లి తేజశ్విని ప్రతిభ కనబరిచింది. సీఈసీ విభాగంలో ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలు రాసిన ఆమె 1000 మార్కులకు గాను 962 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. తేజశ్విని తండ్రి నాగరాజ పాత్రికేయుడు కాగా, తల్లి లక్ష్మీదేవి గృహిణి. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆమె కష్టపడి చదివి ఈ ఘనత సాధించడం విశేషం. విద్యార్థిని విజయంపై అధ్యాపకులు, గ్రామ పెద్దలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా తేజశ్విని మాట్లాడుతూ, “నా విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల మార్గదర్శకత్వమే కారణం. భవిష్యత్తులో మరింత ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాను” అని తెలిపింది.

## పదో తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహక

2లో



### సూర్యఘర్ పథకంతో

# ఇళ్లకు సౌర విద్యుత్

## సెప్టెంబర్ 30 తేదీల్లో పనులు పూర్తి చేయాలి

- చిత్తూరు ఎంపీ ప్రసాదరావు
- ఫీడర్ల నిర్మాణంలో పురోగతి
- అర్హులందరికీ సబ్సిడీ చేరేలా
- చర్యలు:జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు జూన్18 మనం న్యూస్:పునరుద్ధరించబడిన పంపిణీ రంగ పథకం (ఆర్డీఎస్ఎస్), ప్రధానమంత్రి సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాల ప్రయోజనాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని చిత్తూరు ఎంపీ డి ప్రసాదరావు పేర్కొన్నారు, గురువారం స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి చిత్తూరు ఎంపీ దుగ్గమళ్ళ. ప్రసాద్ రావు అధ్యక్షతన విద్యుత్ సంస్కరణల అమలపై కమిటీ సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యేలు, చిత్తూరు గురుజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురలీమోహన్, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, విద్యుత్ శాఖ ఎస్ ఈ, ఎస్ అమర్ బాబు, విద్యుత్ అధికారులు, వివిధ కంపెనీల కాంట్రాక్టులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో గృహ వ్యవసాయ అవసరాలకు వేర్వేరు విద్యుత్ లైన్ల ఏర్పాటుతో పాటు త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు.11కెవి ఆర్ డి ఎస్ఎస్ రూ.468.33 కోట్ల వ్యయంతో చేపట్టిన పనుల్లో ఇప్పటివరకు రూ.241.52 కోట్ల ఖర్చు పెట్టడం జరిగింది. మిగిలినవి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు, కాంట్రాక్టు సక్రంగా పనిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్లాంట్ నిర్మాణంలో జాప్యం వద్దు. నిర్మాణాల ఒప్పందంలో పేర్కొన్న కాల పరిమితికి లోబడి నిర్మాణ పనుల పూర్తిచేయాలని, నిర్మాణ పనుల పై నిర్లక్ష్యం ఉన్న ఏజెన్సీల కాంట్రాక్టర్ రద్దుచేసి బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు, మేఘ వాట్ల రూఫ్ టాప్ లు తరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు, సెప్టెంబర్ మాసం నాటికి పనులని పూర్తి చేయాలని ఆదేశించారు. అక్టోబర్ 5వ తేదీన మరల సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పూతలపట్టు ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగే ఆర్ డిఎస్ఎస్ పలు పనులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని రావాలని కోరారు, నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో రైతులు ఉన్నారని వారికి విద్యుత్ కనెక్షన్లు అందుబాటులో తీసుకొని రావాలని పేర్కొన్నారు,స్థానిక ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ మాట్లాడుతూపీఎం సూర్యఘర్ పథకంపై పట్టణ ప్రాంతాల్లో సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు ఉపయోగపడేలా పీఎం కుసుమ్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. తీర, మెట్ట ప్రాంతాలతో పాటు విద్యుత్ సౌకర్యం అందుబాటులో లేని ప్రాంతాల్లో సోలార్ ఎనర్జీపై ఆధారపడి

2లో

## బయో-చెక్ కిట్లతో గంజాయి నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన పోలీసులు.




డ్రగ్ టెస్ట్ బస్సు ద్వారా 57 మందికి పరీక్షలు – ముగ్గురికి గంజాయి వినియోగం నిర్ధారణ.“మత్తుకు బానిస కావద్దు… భవిష్యత్తు కాపాడుకోండి” అంటూ యువతకు అవగాహన.మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని జిల్లా ఎస్పీ పిలుపు.తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు, పుత్తూరు డీఎస్పీ శ్రీ రవికుమార్ గారి ఆధ్వర్యంలో ఈరోజు సత్యవేడులో గంజాయి నిర్ధారణ పరీక్షలు మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం, యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడడం, ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పుత్తూరు సబ్ డివిజన్ పరిధిలోని సంబంధిత పోలీస్ స్టేషన్‌ల సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డ్రగ్ టెస్ట్ బస్సును వినియోగించి, అత్యాధునిక బయో-చెక్ కిట్ల సహాయంతో మొత్తం 57 మందికి గంజాయి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. నిర్వహించిన పరీక్షల్లో ముగ్గురు గంజాయి వినియోగించినట్లు తేలగా, వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు పోలీసులు చర్యలు ప్రారంభించారు.గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. “మత్తుకు బానిస కావద్దు… భవిష్యత్తు కాపాడుకోండి” అనే సందేశంతో యువతకు చైతన్యం కల్పించారు.

## కేజీబీవీ కడపల్లిలో బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమం



శాంతిపురం మండలం జూన్ 18 మనం న్యూస్:

గురువారం కేజీబీవీ కడపల్లి పాఠశాలను బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్‌పర్సన్ కె. జి. వెంకట పద్మలత సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి బాలల హక్కులు, బాలికల విద్య ప్రాముఖ్యత, రక్షణ, భద్రత సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థిలను తమ సమస్యలు, సందేహాలను నిర్భయంగా వ్యక్తపరచాలని, విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని ఆమె సూచించారు.పాఠశాలలో అందిస్తున్న విద్యా సౌకర్యాలు, వసతి, భోజనం ఇతర మౌలిక సదుపాయాలపై విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సెల్వ పాండియన్, చంద్రమ్మ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.బాలికల సమగ్ర అభివృద్ధి, భద్రత వారి హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

### మామిడి రైతులకు గోష

# కూటమి ప్రభుత్వానికి కచ్చితంగా తగులుతుంది

- సియం సొంత జిల్లాలో గిట్టుబాటు ధర లేక తల్లడిల్లి పోతున్న మామిడి రైతన్న
- మామిడి రైతులకు వెంటనే గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోకపోతే ఉద్యమిస్తాం:భూమనకరుణాకర్ రెడ్డి, నారాయణస్వామి






గంగాధర నెల్లూరు జూన్18 మనం న్యూస్: సీఎం సొంత జిల్లాలో మామిడి రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంటే ఏమాత్రం చీమంతైనా పట్టని కూటమి ప్రభుత్వంపై ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి తీవ్రంగా మండిపడ్డారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల దీన పరిస్థితి తీవ్ర ఇబ్బందులు పడుతున్న కూటమి ప్రభుత్వం అసలు పట్టించుకోకపోవడం పై జీడి నెల్లూరులో నిరసన తెలియజేశారు. గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మామిడి రైతులకు కష్టాలపై ఎట్టరి పరిసర ప్రాంతంలోని మామిడి తోటను పరిశీలించారు. మామిడి తోటలో కుళ్ళిన మామిడి ని చూసి చలించి పోయారు. రోడ్లకు ఇరువైపున కుల్లిన మామిడినీ పారబోతను పరిశీలించారు. జైన్ మామిడి గుజ్జు పరిశ్రమ వద్ద వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో నిరసనగా ర్యాలీగా వచ్చారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, కూటమి ప్రభుత్వ మొద్దు నిద్ర లేవాలని నినాదాలు ఇచ్చారు. అనంతరం జైన్ మామిడి గుజ్జు పరిశ్రమ గేటు వద్ద బైటాయించి నిరసన తెలియజేశారు. రైతుల గోష కూటమి ప్రభుత్వానికి తగులుతుంది : ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి మామిడి రైతుల గోష ఉసురు కూటమి ప్రభుత్వానికి కచ్చితంగా తగులుతోందని ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. జైన్ మామిడి గుజ్జు పరిశ్రమ వద్ద బైఠాయించి నిరసన తెలియజేస్తూ మీడియాతో మాట్లాడారు.కిలోమీటర్ల మేర గత 15 రోజులుగా మామిడి రైతుల కష్టాలు పడుతుంటే కూటమి

2లో

## ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ ఉద్యోగులు, మేనకూరు గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం.



- హెల్మెట్ వినియోగం, రహదారి భద్రతా నియమాలపై అవగాహన.
- గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై చైతన్యం.
- సురక్షిత జీవన విధానాల కోసం ప్రజల భాగస్వామ్యం అవసరమని పోలీసుల సూచన.

తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు నాయుడుపేట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీకాళహస్తి రోడ్డులో ఉన్న శ్రీనివాస కళ్యాణ మండపంలో ప్రీమియర్ ఎనర్జిస్ కంపెనీ ఉద్యోగులు మరియు మేనకూరు గ్రామస్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రహదారి భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించకపోవడం వల్ల సంభవించే ప్రమాదాలు, తీవ్ర గాయాలు, ప్రాణనష్టం వంటి పరిణామాల గురించి వివరించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలను పాటించడం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి భద్రతా సూచనలు తెలియజేశారు.అదేవిధంగా గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ వ్యవస్థ, సమాజంపై కలిగే ప్రతికూల ప్రభావాలను వివరించారు. మాదక ద్రవ్యాల బారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## మామిడి రైతులను ముంచేస్తున్న కూటమి ప్రభుత్వం...

2లో



### చేపల మార్కెట్ లో

# కుళ్ళిన చేపలు, రొయ్యలు..

- రెండు దుకాణాలు సీజ్.
- హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్.

తిరుపతిటౌన్,జూన్ 18, మనం న్యూస్:తిరుపతి నగరంలోని చేపల మార్కెట్లో కుళ్ళి దుర్వాసనతో కూడిన చేపలు, రొయ్యలు ఉన్న రెండు దుకాణాలను సీజ్ చేశామని 1నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనలతో, కమిషనర్ ఆదేశాల మేరకు లీలా మహల్ వద్ద గల చేపల మార్కెట్ లో వెటర్నరీ ఆఫీసర్, పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి గురువారం ఉదయం ఆకస్మిక తనిఖీ లు నిర్వహించామని తెలిపారు. తిరుపతి నగరంలోని లీలామహల్ వద్ద గల చేపల మార్కెట్ లో

2లో

### నీట్ పునఃపరీక్షను ఎటువంటి పొరపాట్లకు

# తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- నీట్ పునఃపరీక్షను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని పగడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలి : జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు




తిరుపతిటౌన్,జూన్ 18, మనం న్యూస్:జిల్లాలో ఈ నెల 21 వ తేదీన నిర్వహించనున్న నీట్ పునఃపరీక్షను ఎలాంటి లోపాలకు తావులేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు నీట్ పునఃపరీక్ష నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఎస్పీ సుబ్బరాయుడు, నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవి, డి ఆర్ ఓ నరసింహులు, లైజన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 21 వ తేదీన నిర్వహించనున్న నీట్ పునఃపరీక్షను ఎలాంటి లోపాలకు తావులేకుండా పగడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష నిర్వహణలో పాల్గొనే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అభ్యర్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి ఉండదన్నారు.. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో నిబంధనలను కచ్చితంగా

2లో



## ప్రజా సేవకే అంకితం! ఎంపీపీ యుగంధర్ రెడ్డి

- మీ సహాయ సహకారాలు మరువలేనివంటూ వెల్లడి
- ప్రభుత్వ సేవలన్ని రైతులకు అందిస్తా... సింగిల్ విండో చైర్మన్ ముత్తం ప్రభాకర్
- భాకారాపేట,దిగవూరు భూ రీసర్వే అక్రమాలను అరికట్టాలంటూ డిమాండ్

చిన్నగొట్టిగల్లు జూన్ 18 మనం న్యూస్: ప్రజా సేవకే తన జీవితం అంకితమని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ యుగంధర్ రెడ్డి అన్నారు. గురువారం ఎంపీపీ యుగంధర్ రెడ్డి అధ్యక్షతన చిన్నగొట్టిగల్లు మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ పలు శాఖాధికారులు, ప్రజాప్రతినిధులైన మీ అందరి సహకారం వల్లనే చిన్నగొట్టిగల్లు మండలాన్ని అభివృద్ధిలో ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దానని అన్నారు. ప్రజలకు సేవ చేయడంలోనే జీవిత పరమార్థం దాగి ఉందని వెల్లడిస్తూ ఆయన ప్రజల ఆశీస్సులను కోరారు. చిన్నగొట్టిగల్లు మండల సింగిల్ విండో చైర్మన్ ముత్తం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రైతును రారాజును చేసేలా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. సింగల్ విండో విధానంతో సంక్షేమ పథకాలను రైతాంగానికి చేరవేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గిడ్డయ్య, డి.టి భాస్కర్, ఏవో ధనలక్ష్మి, ఎం ఈ ఓ 2గోపినాథ్, హౌసింగ్ ఏఈ వరముని, ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి, పి.ఆర్.ఏ ఈ ప్రకాష్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ రామ్మూర్తి, పలు శాఖాధికారులు పాల్గొన్నారు.

## ఇళ్లకు సౌర విద్యుత్

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయం సాగిస్తున్న ప్రజలను దృష్టిలో ఉంచుకుని అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాల్లోని చెరువు కట్టలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసే అవకాశాలపై ఫీజిబిలిటీ స్టడీ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో విద్యుత్ నష్టాలను తగ్గించేందుకు వీధి దీపాలను ఆటోమేటిక్ వ్యవస్థలతో అమలు చేయాలన్నారు.జిల్లాలో వివిధ విద్యుత్ సంస్కరణల అమలలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించాలి అటువంటి నివేదికలను అటువంటి నివేదికలను ఎమ్మెల్యేలకు అందజేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద18456ఆర్ టి ఎస్ ప్లాంట్స్ అమోదించడం జరిగింది.1408 ఆర్ టిఎస్ ప్లాంట్స్ పూర్తి చేయడం జరిగింది.సాధారణ వర్గాలకు 1 కేవీ నుంచి 3కేవీ వరకు సోలార్ యూనిట్లపై సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 4500 కనెక్షన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు యూఎస్ఏ మోడల్ కింద నెలకు 200 యూనిట్లలోపు వినియోగం ఉన్న వారికి ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించారు.పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులకు పగటిపూట నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో డి ముని చంద్ర, సురేష్ కుమార్, రామాంజనేయులు, అధికారి అబ్దుల్ గయా, క్రాంప్టన్, రాఘవ కన్ స్ట్రక్షన్స్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు గోష

## కూటమి ప్రభుత్వానికి కచ్చితంగా తగులుతుంది

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికిపట్టలేదనిమండిపడ్డారు. చిత్తూరు జిల్లాలో 60 వేల మంది రైతులకు పైగా మామిడి పంటను పండిస్తున్నారని, రెండున్నర లక్షల హెక్టార్లలో పంట దిగుబడి వస్తుందని ముందస్తు వంచనాలు ఎక్కడ చేశారని ప్రభుత్వ వైఖరి పై మండిపడ్డారు. గత ప్రభుత్వం మామిడి రైతులు ఇబ్బంది పడగా , ముందస్తు ప్రణాళికలు లేకుండా తీవ్ర అవస్థలు రైతులు పడుతుంటే మామిడి రైతుల గోడు ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. తిండి నీరు నిద్ర లేకుండా రోజుల తరబడి కిలోమీటర్ల మేర క్యూ లైన్ లో నిలుచుని ఉంటే నాలుగు ఐదు రోజుల తర్వాత ఫ్యాక్టరీ గేట్లోకి వస్తే టన్ను కాయలకు గాను అర టన్ను కాయలు మాత్రమే కొనుగోలు చేసి మిగతావి కుళ్లిపోయాయని బయటకు పంపిస్తున్నారు. సగం పంట కుళ్లిపోతుంటే తిరుపతి చిత్తూరు జిల్లా కలెక్టర్లు మామిడికాయలను కొయ్యొద్దు అంటూ రైతులను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఫ్యాక్టరీ యాజమాన్యాల వద్ద కమిషన్ కొట్టడానికి మోద్దు నిద్రపోతుందని , ఇకనైనా గిట్టుబాటు ధర కల్పించకపోతే మామిడి రైతులను ఆదుకోకపోతే ఉద్యమ బాట తప్పదని హెచ్చరించారు. మామిడి రైతులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని అన్నారు. రైతుల పక్షాన పోరాడేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. కన్నీరు కారుస్తుంటే సంతోషంగా ఉన్నారు అనడం రాక్షసానందం : మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు కంట కన్నీరుకు బదులు రక్తం వస్తుంటే నాలుగు రోజుల క్రితం తిరుపతిలో సీఎం చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు రైతులు సంతోషంగా ఉన్నారు అనడం వారి రాక్షసానందం అని రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మండిపడ్డారు. వేలాది లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చుకుని పెట్టుబడి లు పెట్టుకొని సంవత్సరం పాటు కష్టపడి పంటను పండిస్తే కొనుగోలు ధర లేక రైతులు తల్లడిల్లి పోతున్నారన్నారు. గత ప్రభుత్వంలో 20 రూపాయలకు ఏనాడు తగ్గింది లేదని, చంద్రబాబు ప్రభుత్వం రాగానే నాలుగు రూపాయలకు పడిపోయిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమ బాట పడితే ఎయిట్ ప్లస్ ఫోర్ ఇస్తానని చెప్పి రైతులను మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు. వ్యవసాయం దండుగా అని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న మాటలను గుర్తు చేశారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఎక్కువ శాతం రైతులు మామిడి పంటనే పండిస్తున్నారని రైతే రాజుగా ఉన్న రోజుల నుండి దీనస్థితికి పడిపోయే రోజులకు రావడానికి కారణం కూటమి ప్రభుత్వమేనని మండిపడ్డారు. మామిడి లోడ్ల ట్రాక్టర్లను పోలీసులు ఖాళీ చేయించేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మామిడి రైతుల పక్షాన పోరాడేందుకు గంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని జైన్ మామిడి గుజ్జు పరిశ్రమ వద్దకు వస్తుందని పోలీసుల భారీ భద్రతతో మోహరించారు. డి ఎస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో నలుగురు సిఐలు, 6 మంది ఎస్ఐలు , ఏ ఎస్సైలు , కానిస్టేబుల్ లతో జైన్ మామిడి గుజ్జు పరిశ్రమ వద్ద ఉదయం నుండి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తున్నారని రోడ్లపై ఉన్న ట్రాక్టర్లను బలవంతంగా కాళీ చేయించేశారు. సీరియల్ నెంబర్ కేటాయించకపోయినా కూడా పరిశ్రమలోనికి క్షణాలలో తరలించేశారు. రైతుల పక్షాన పోరాడేందుకు తాము వస్తుండడంతో పోలీసుల యాక్షన్ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వానికి పోలీసులు పనిచేస్తున్న తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ రక్షించాల్సిన పోలీసులే ప్రభుత్వానికి కొమ్ము కాస్తుండడం పై తీవ్రంగా మండిపడ్డారు. బలవంతంగా ట్రాక్టర్లను పంపించేయడంతో పలువురు రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు .

## చేపల మార్కెట్ లో కుళ్ళిన చేపలు, రొయ్యలు..

(మొదటి పేజీ తరువాయి)

22 షాపులు ఉన్నాయి. ఇక్కడ కుళ్ళిన చేపలు విక్రాయిస్తున్నట్లు పిర్యాదులు వచ్చాయని తెలిపారు. చేపలు, రొయ్యలను ఫ్రీజర్లలో ఉంచి విక్రాయిస్తున్నారని తెలపడంతో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ఇందులో షాప్ నంబర్ 9, షాప్ నెంబర్ 10 షాపులలో చెడిపోయినటువంటి నిల్వ ఉంచిన చేపలను, రొయ్యలను గుర్తించామని తెలిపారు. ఫ్రీజర్ కి మూతలు లేకుండా సరియైన పద్ధతిలో నిలువ చేయకపోవడం వలన అందులోని చేపలన్ని పురుగులు పట్టి దుర్వాసన్ వస్తోందని తెలిపారు. ఆ రెండు షాపులలో నిల్వ ఉన్నటువంటి చేపలను తీయించి వాటిపై క్రిమిసంహారకాలను చల్లించి, మున్సిపల్ వాహనంలో డంపింగ్ యార్డుకు తరలించామని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 492 నుంచి 498 వరకు 521 సెక్షన్ 541 నుంచి 546 వరకు మరియు 622సెక్షన్ లను అనుసరించి తనిఖీలు నిర్వహించి అందులో ప్రజారోగ్యమునకు హాని కలిగించే విధంగా ఉన్నటువంటి చేపలను స్వాధీనం చేసుకొని సదరు 9,10 షాపులకు ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి సీజ్ చేశామని తెలిపారు.

# వైకుంఠమాలగా నిర్మించిన రోడ్డులో రాజకీయాలు అవసరమా.?

- భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరిస్తున్న తమ్ముళ్లు



తిరుపతి రూరల్ జూన్18 మనం న్యూస్: తిరుమల శ్రీవారి దర్శనానంతరం భక్తులు నేరుగా పేరూరు వద్దనున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి తల్లి వకుళా దేవి ఆలయానికి చేరుకునేలా టీటీడీ నిధులతో రహదారి నిర్మాణం చేసింది. భక్తుల సౌకర్యార్థం నాలుగు వరుసలతో విశాలమైన రహదారిని నిర్మించి వకుళా దేవి ఆలయానికి వెళ్లడానికి సులభతరం చేసింది. సుమారు రూ.21కోట్లు మేరకు టీటీడీ నిధులు ఖర్చు చేసి నిర్మించిన రహదారిపై టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామావు విగ్రహం ఏర్పాటు చేయడం వివాదానికి దారితీసింది. చెర్లోపల్లి సమీపంలో ఏర్పాటు చేయనున్న ఈ విగ్రహంపై స్థానికులు, శ్రీవారి భక్తులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.దేవస్థానం నిధులు భక్తుల సౌకర్యాలు, ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం వినియోగించాల్సి ఉండగా, ఆ నిధులతో నిర్మించిన రహదారిలో రాజకీయ నాయకుడి విగ్రహం ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. వకుళాదేవి ఆలయానికి వెళ్లే మార్గంలో భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి కలిగించేలా వకుళాదేవి విగ్రహం కానీ శ్రీవారి దశావతారాల్లో ఏదో ఒక అవతారంకు చెందిన విగ్రహాలను ఏర్పాటు చేయాల్సింది పోయి రాజకీయ నాయకుడి విగ్రహం ఏర్పాటు చేయడం ఏమిటని నిలదీస్తున్నారు. భక్తుల మనోభావాలతో సంబంధం లేకుండా తెలుగు తమ్ముళ్లు అత్యుత్సాహంతో కొత్తగా నిర్మిస్తున్న చెర్లోపల్లి సర్కిల్ లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామన్న సంకేతం ఇచ్చేలా ఓ ఫ్లెక్సీని నిలబెట్టడం చర్చకు దారి తీస్తోంది.

**రాజకీయ ముద్ర ఎందుకు..?**

భగవంతుని సొమ్ముతో నిర్మించిన రోడ్డుపై రాజకీయ ముద్ర ఎందుకు?' అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. వైకుంఠ మాలగా టీటీడీ నిర్మించిన రోడ్డుపై రాజకీయ నాయకుని విగ్రహం పెట్టకుండా టీటీడీ అడ్డుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి బదులుగా శ్రీవారి తల్లి వకుళాదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆ ప్రాంతానికి వకుళ కూడలిగా నామకరణం చేస్తే మరింత ఆధ్యాత్మిక ప్రాధాన్యం చేకూరుతుందని భక్తులు కోరుతున్నారు. ఈ అంశంపై టీటీడీ అధికారులు వెంటనే స్పందించి భక్తుల మనోభావాలను గౌరవించేలా నిర్ణయం తీసుకోవాలని స్థానికులు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## తోతాపురి మామిడి రైతులకు

# గిట్టుబాటు ధర కల్పించేందుకు నిరంతర చర్యలు

- రైతులూ ఆందోళనచెందొద్దు: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, జూన్ 18 మనం న్యూస్: జిల్లాలో తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న ధరల సమస్యలపై జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందని, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా అన్ని స్థాయిల్లో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మీడియా మిత్రులతో నిర్వహించిన సమావేశంలోతెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ కార్యక్రమం అమలపై జిల్లా కలెక్టర్ పత్రిక సమావేశం నిర్వహించారు సమీక్ష అనంతరం జిల్లాలో తోతాపురి గిట్టుబాటు ధరపై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వేలాది మంది రైతులుతోతాపురి రకం పై ఆధారపడి ఉన్నారని గత నెల రోజులుగా ఎగుమతిదారులు, ప్రాసెసింగ్ కంపెనీలు, బాట్లింగ్ కంపెనీల ప్రతినిధులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం దిండిగల్, కృష్ణగిరి, శ్రీనివాసపురం, చిత్తూరు మార్కెట్లలో తోతాపురి మామిడి ధరలు కిలోకు రూ.5 నుంచి రూ.6 మధ్య కొనసాగుతున్నాయని తెలిపారు. ధరలు తగ్గడానికి ప్రధాన కారణం మార్కెట్లో డిమాండ్ తగ్గడమేనని వివరించారు. కోకాకోలా, పెప్సీ వంటి ప్రముఖ కంపెనీలతో చర్చలు జరపగా, వచ్చే జనవరి, ఫిబ్రవరి నెలల వరకు అవసరమైన మామిడి గుజ్జు నిల్వలు తమ వద్ద ఇప్పటికే ఉన్నాయని, ప్రస్తుతం కొనుగోళ్లపై డిమాండ్ తక్కువగా ఉందని వారు తెలిపినట్లు వెల్లడించారు.

అలాగే సౌదీ అరేబియా, ఒమాన్ వంటి దేశాలకు మామిడి ఎగుమతులు కూడా కొంత మేర తగ్గడంతో మార్కెట్లో కొనుగోళ్లపై ప్రభావం పడిందని తెలిపారు. మరోవైపు సాగు వ్యయాలు పెరగడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ధరలు తగ్గడం రైతులకుఆర్థికంగాభారంగామారిందన్నారు. చిత్తూరు, కృష్ణగిరి జిల్లాల ప్రాసెసర్లతో కూడా ప్రత్యేకంగా చర్చలు జరిపినట్లు తెలిపారు. మార్కెట్ పరిస్థితులు, డిమాండ్, లాభదాయకత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని వారు ధరలు నిర్ణయిస్తున్నారని చెప్పారు. జిల్లాలో అధికశాతం ప్రాసెసర్లు రైతులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నప్పటికీ, కొంతమంది తక్కువ ధరలు ప్రకటించడం వల్ల మార్కెట్‌పై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ, మంత్రివర్యులు, వ్యవసాయ ప్రిన్సిపల్ సెక్రటరీలతో అధికారులు, సంబంధిత సంస్థలతో కలిసి పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో కూడా చర్చలు జరుగుతున్నాయని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలపై ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు చెప్పారు.మార్కెట్ పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు జిల్లా అధికారుల బృందాలు కృష్ణగిరి, శ్రీనివాసపురం తదితర ప్రాంతాలను సందర్శించి రైతులు, వ్యాపారులు, ప్రాసెసర్లతో చర్చలు జరిపాయని వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిశీలిస్తే రాబోయే పది రోజులలో మార్కెట్లో నిల్వలు తగ్గి వినియోగం పెరగడం వల్ల ధరలు కొంత మేర మెరుగుపడే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. తోతాపురి మామిడి రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, ప్రభుత్వ స్థాయిలో ఏవైనా కొత్త నిర్ణయాలు లేదా సహాయక చర్యలు తీసుకున్న వెంటనే రైతులకు తెలియజేస్తామని తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహక

# బహుమతులు అందజేసిన ఎస్టీయు




రామసముద్రం, జూన్ 18 మనం న్యూస్ : రామసముద్రం మండలం లో ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందచేసిన ఉపాధ్యా సంఘాలు.మండల ఎస్ టి యు శాఖ ఆధ్వర్యంలో ఏపీ మోడల్ స్కూల్ పాఠశాల లో జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు గోపీనాథ్ 27 వేల రూపాయలు నగదు బహుమతులు పిల్లలకు అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి హేమలత మాట్లాడుతూ ఎస్టీయు నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన్ మాట్లాడుతూ సంఘ కార్యక్రమాలతోపాటు సామాజిక కార్యక్రమాలను, పేద పిల్లల చేయుత కు రామసముద్రం మండలంలో ఎస్టీయూ శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందినట్లు చెప్పారు.మండలంలో పనిచేసి రిటైర్డ్ అయిన గోపీనాథ్ సేవలు మరవలేనివని పేర్కొన్నారు. మంచి మనసుతో పేద పిల్లలకు వేల రూపాయలు ఖర్చు చేస్తున్న గోపీనాథ్ అందరికీ ఆదర్శప్రాయుడని చెప్పారు.ఈ సందర్భంగా మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన జిల్లా పరిషత్ చెంబకూరు ఉన్నత పాఠశాల విద్యార్థి పవన్ కుమార్ కు మొదటి బహుమతిగా 5116/- రూపాయలు నగదు అందజేశారు.అలాగే రెండో బహుమతిగా ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి వైష్ణవి కు 3116/- , అరికల ఉన్నత పాఠశాల విద్యార్థి అమృత వర్షిని కు మూడవ బహుమతి కింద 2116/- నగదు అందజేయడం జరిగింది.వీటితోపాటు మండలంలోని చెంబకూరు ,మట్లవారిపల్లి, రామసముద్రం, కేజీబీవీ ,ఏపీ మోడల్ స్కూల్, కెసిపల్లి, అరికల ఉన్నత పాఠశాలల నుంచి అత్యధిక మార్కులు సాధించిన మరో 14 మంది విద్యార్థులకు ఒకొక్కరికి 1116/- రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మునస్వామి నాయక్, చెంబకూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, కేజీబీవీ ఎస్ ఓ మస్తాన్ బి,ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల మురళి, రామసముద్రం అద్యక్షుడు అయూబ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి రమాదేవి, ఆర్థిక కార్యదర్శి సురేష్, రాష్ట్ర కౌన్సిలర్ సుబ్బారెడ్డి, ఎస్ టి యు అన్నమయ్య జిల్లా, మండల నాయకులు మనోహర , అనిల్ కుమార్, నరసింహులు , మహీధర్ రావు, మహీధర్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, నరసింహులు , బాలాజీ, శ్రీనివాసులు, గురు ప్రసాద్, చలపతితదితరులు పాల్గొన్నారు.

# మామిడి రైతులను ముంచేస్తున్న కూటమి ప్రభుత్వం...

- గిట్టుబాటు ధర లేకుండా ఇబ్బందులు పాలవుతున్న మామిడి రైతులు..
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం
- గతంలో సబ్సిడీలను రైతులకు అందేది...



బంగారు పాల్యం జూన్ 18 మనం న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి కూటమి ప్రభుత్వం మామిడి రైతులకు గిట్టుబడతారా లేకుండా చేస్తున్నదని బంగారు పాలెం మండలం మార్కెట్ యాడ్ 59వ వ్యాపారిస్తుడు వైయస్సార్ పార్టీ నాయకుడు గోవిందస్వామి గురువారం మీడియా సమావేశంలో తెలిపారు. 59వ మామిడి మండి వచ్చే వ్యాపారిస్తులు కొంతమంది వ్యాపారం చేయలేక సొంత తోపులు కోసెలు కాయలను అమ్ముకోలేక గత రెండు రోజులుగా మండీ లోనే పడిగాపులు కాస్తున్నారు. గతంలో ప్రభుత్వం సబ్సిడీనా అందించేది. ఇప్పుడు సబ్సిడీ లేక కేజీ. 2.రూపాయల 50 పైసలు. 3. రూపాయలు అమ్ముతున్నారు. దీనికి కమిషను దీనికి కమిషను. మామిడి తోపు నుండి తీసుకొస్తే ట్రాక్టర్ బాడిగ. కోత కూలి. వారికి భోజనము. టిఫిను. 2.రూపాయలు గాని. 3. రూపాయలు గాని. మండి వారి ఇస్తే వారికి సరిపోతున్నది. ఇలా ఉంటే రైతులు ఎలా బతకాలి. వ్యాపారస్తులు ఎలా బ్రతకాలి. అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్ర ముఖ్యమంత్రి. నారా చంద్రబాబు నాయుడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. రైతులకు గురించి పట్టించుకోవడము దారుణంగా ఉందని బంగారుపాళ్యం మండలంలోని వ్యాపారస్తులు మండి యజమానులు వాంపుతున్నారు. చంద్రబాబు నాయుడు రైతులంటే పట్టదా... అర్థం కాక ఇబ్బందులు పడుతున్నారు.. రైతు ఏడాది పాటు మామిడి చెట్లను నీళ్ల కట్టి. ఎరువులు వేసి. మామిడి చెట్లకు మందు కొట్టి. అప్పో సప్పో చేసిపండించిన పంట కు గిట్టుబడతారా లేక సంవత్సరం అంతా కష్టపడి రెండు రూపాయల కేజీ మూడు రూపాయల కేజీ అమ్ముకుంటే ఎలా బతకాలో అర్థం కాని పరిస్థితిలో రైతన్నను వాము పోతున్నారు. ఇలా అయితే రైతులు ఎలా బతకాలి దేవర. ఇప్పటికైనా ఆలోచించి రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తే రైతులు కొంతమంది సంతోషం వ్యక్తం చేస్తారు. లేదంటే రైతులకు కష్టకాలం మొదలైందని అనుకుంటారు. బంగారుపాలి మండలంలోని ఏ ఒక్క రైతు కూడా పండించిన పంటకు గిట్టుబడుతారు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు మ యజమానులు

## డ్రోన్ సాంకేతికతతో

## పేకాట స్థావరంపై దాడి -నలుగురు అరెస్ట్



శాంతిపురం మండలం జూన్ 18 మనం న్యూస్ఫమండల పరిధిలోని కేనమాకులపల్లి పంచాయతీ పరిధిలోని సిద్దవూరు గ్రామ సమీపంలోని మునేశ్వరస్వామి ఆలయానికి చెందిన కర్పూరం తోటలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధునిక డ్రోన్ సాంకేతికతను వినియోగించి నిఘా నిర్వహించారు. డ్రోన్ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరేష్ ఆధ్వర్యంలో పోలీస్ బృందం ఆకస్మిక దాడి నిర్వహించింది. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రదేశంలో జూదం ఆడుతూ నగదు పై పందేలు కాస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితుల వద్ద నుండి పందెం సొమ్ము రూ.6,500/-, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలు జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అటువంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని రాళ్ళబూదుగూరు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ ఐ నరేష్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యలపై అనుక్షణం స్పందించే పవన్ నీ విమర్శించేఅర్హతపేర్నినానికిఉందా!

● ప్రజాధరణను తగ్గించడం ఎవరివల్ల సాధ్యం కాదు!

● జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి పీఏ శివయ్య-!



పూతలపట్టు జూన్ 18 మనం న్యూస్: ప్రజా సమస్యలపై అనుక్షణం ప్రజల కోసం పోరాడే వ్యక్తి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని విమర్శించడం పేర్ని నానికి అర్హత ఉందా ప్రజాదరణను తగ్గించడం ఎవరివల్ల వాక్యం కాదు అంటూ గురువారం జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి పిఏ శివయ్య ఒక ప్రకటనలోతీవ్రంగా ఖండించారు.ప్రజా సేవలో ముందున్న పవన్ కళ్యాణ్‌పై పెర్ని నాని విమర్శలు దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనం అన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వరంగల్ జిల్లాలో నిరంజన్ కుటుంబాన్ని పరామర్శించిన విషయాన్ని రాజకీయ కోణంలో చూస్తూ వైసీపీ నేత పెర్ని నాని చేసిన విమర్శలు పూర్తిగా బాధ్యతారాహిత్యమైనవి. బాధలో ఉన్న కుటుంబాలను పరామర్శించడం, వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం పవన్ కళ్యాణ్ మానవతా దృక్పథానికి నిదర్శనం. ప్రతి అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం వక్రీకరించడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారింది. ప్రజల సమస్యలపై స్పందించే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఎప్పుడూ ముందుంటారు. అలాంటి నాయకుడిపై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా పెర్ని నాని తన రాజకీయ అసహనాన్ని బయటపెట్టుకున్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో జరిగిన అనేక అన్యాయాలపై నోరు మెదపని పెర్ని నాని, ఇప్పుడు పవన్ కళ్యాణ్ ప్రజాసేవా కార్యక్రమాలను విమర్శించడం హాస్యాస్పదం. ప్రజలు ఇప్పటికే వైసీపీ నాయకుల ద్వంద్వ వైఖరిని గమనిస్తున్నారు.జనసేన పార్టీ ప్రజల పక్షాన నిలబడే తన ధోరణిని కొనసాగిస్తుంది. నిరాధార విమర్శలతో పవన్ కళ్యాణ్ ప్రజాదరణను తగ్గించడం ఎవరి వల్లా సాధ్యం కాదు.

## బాల్యవివాహ నిరోధక చట్టం, పోక్సో చట్టం, శక్తి యాప్ అవగాహన కల్పించిన చిత్తూరు పోలీసులు




చిత్తూరు జూన్18 మనం న్యూస్:చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు శక్తి టీం నోడల్ అధికారి నాన్ కేడర్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో శక్తి బృందాలు మహిళా స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మహిళ స్టేషన్ ఎస్.ఐ. సుబ్బారెడ్డి గురువారం చిత్తూరు పట్టణములోని కస్తురిబ బాలికల పాఠశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ మాట్లాడుతూ, బాల్యవివాహం ఒక పెద్ద సమస్య. బాలికలు 18 సంవత్సరాలు పూర్తిచేయక ముందే పెళ్లి జరపడం చట్ట విరుద్ధం. చిన్న వయసులో పెళ్లి చేస్తే చదువు ఆగిపోవడం, ఆరోగ్య సమస్యలు రావడం, భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. అందుకే మీరు చదువులో ముందుకు వెళ్లి, జీవితాన్ని సక్రమంగా తీర్చిదిద్దుకోవాలి.పోక్సో చట్టం చాలా కఠినమైనది. 18 సంవత్సరాల లోపు పిల్లలపై లైంగిక వేధింపులు, దాడులు జరిగితే దానికి కఠినమైన శిక్షలు ఉంటాయి. ఇలాంటి సంఘటన ఎప్పుడైనా ఎదురైతే భయపడకుండా పోలీసులకు తెలియజేయాలి.అత్యవసర పరిస్థితుల్లో 112 (ఎమర్జెన్సీ నంబర్), 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్), వంటి హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తుంచుకోవాలి. ఇవి మీకు వెంటనే సహాయం అందిస్తాయి. బాలికల కోసం ప్రభుత్వం అందించిన శక్తి యాప్ చాలా ఉపయోగకరమైనది. ఎటువంటి ప్రమాదం ఎదురైనా ఆ యాప్‌లో సులభంగా పోలీసులకు సమాచారం ఇవ్వగలరు. మీ భద్రత కోసం తప్పనిసరిగా ఈ యాప్ ఉపయోగించాలి.మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అత్యవసర సమయంలో ఒకే (ఎస్ఓఎస్) బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుంది. ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకుఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు.


## సక్రమమైన పద్ధతిలో రీ సర్వే జరగాలి

● తాసిల్దార్ ఉదయ్ సంతోష్



పూతలపట్టు జూన్ 18 మనం న్యూస్:పార్టీలకతీతంగా రైతులకు ఇబ్బంది లేకుండాఎలాంటి పొరపాట్ల జరగకుండా సక్రమమైన పద్ధతిలో భూములు రిసర్వ్ చేయాలని పూతలపట్టు తాసిల్దార్ ఉదయ సంతోష్ స్పష్టం చేశారు.గురువారంతలపులపల్లి గ్రామంలో భూములురిసర్వే తహసిల్దార్ ఉదయ్ సంతోష్ ఆధ్వర్యంలో జరిగింది. భూములురిసర్వే లోడిటీ మునికృష్ణ ,మండల సర్వే చంద్రశేఖర్, సచివాలయ వీఆర్వో అరుణ ,సచివాలయ సర్వేయర్ బేబీ ,వీ.ఆర్.ఏ. మోహన్, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఉదయ్ సంతోష్ మాట్లాడుతూ సర్వే చేసేటప్పుడు పార్టీలకు అతీతంగా రైతులకు మేలు జరిగే విధంగా ఆచితూచి సర్వే చేయాలని రైతులు తమ భూములు తగ్గిపోయిందని తమ భూములు వేరే పాస్ పుస్తకంలో నమోదు చేశారని తన వద్దకు ఫిర్యాదు రాకూడదని ఆయన సర్వే చేసే అధికారులను హెచ్చరించారు. సక్రమంగా భూమి రీ సర్వే చేయకుంటే రైతులు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని తరచూ తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడకూడదని ఆయన అన్నారు వీలైనంతవరకు రైతులు వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అయ్యేలా చేయాల్సిన అవసరం ఉందని ఆయన కొనియారు .లేని పక్షంలో రైతులు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఉంటారని దానిపై పలు సమస్యలు ఎదురవుతాయని అలాంటి సమస్యలు రాకుండా రెవెన్యూ సిబ్బంది చూడాల్సిన అవసరం ఉందన్నారు.

## అమ్మవారి సేవలో ఒరిస్సా హైకోర్టు సిజే



ఒరిస్సా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ హరీష్ టాండన్ తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని గురువారం దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణ, సూపరింటెండెంట్ ముని చెంగల్రాయులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## జాతీయ టీబీ ముక్త భారత్ అభియాన్ 2.0 కార్యక్రమం

కుప్పం జూన్18 మనం న్యూస్: కుప్ప పి.ఈ.ఎస్. ఆసుపత్రిలో టీబీ ముక్త భారత్ అభియాన్ 2.0లోభాగంగా నిర్వహిస్తున్న 100రోజుల టీబీ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు మెడికల్సూపరింటెండెంట్ డా. ఎన్.కె. సుబ్రహణం తెలిపారు.చిత్తూరు జిల్లా టీబీ నివారణ అధికారి డా. వెంకట ప్రసాద్ నాయకత్వలో నిర్వహించిన ఈకారక్రమంలో పి.ఈ.ఎస్. ఆసుపత్రి కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. చిత్ర నాగరాజ్ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ ప్రజల్లో టీబీ వ్యాధి వ్యాప్తి చెందకుండా పాటించాల్సిన ముందుజాగ్రత్త చర్యలుఅలాగే వ్యాధి సోకిన తర్వాత పొందవలసిన వైద్యసేవల గురించి అవగాహన కల్పించారు. ఎక్కువరోజుల పాటు దగ్గు ఉండటం, బరువు తగ్గడం, ఆహారం సరిగా తీసుకోలేకపోవడం వంటిలక్షణాలు కనిపించినపుడు వెంటనే వైద్యులను సంప్రదించి సరైన చికిత్సపొందాలనిసూచించారు.టీబీ వాధి సోకిన వారు భయపడకుండా, సరైన సమయంలో వైద్యసేవలు పొందడం ద్వారాపూర్తిగా కోలుకోవచ్చునని తెలిపారు. అలాగే ఇందుకు అన్ని గవర్నమెంట్ హాస్పిటల్ నందుమరియు పి ఇ ఎస్ ఆసుపత్రిలో నుఉచితంగా మందులు పొందవచ్చునని తెలియజేసారు.ఈ కారక్రమంలో కమూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. చిత్ర నాగరాజ్, ప్రొఫెసర్ డా. అనిల్రాజు, డా. వివిగ్నేష్ డా. బాలాజీ, టీబీ హెల్త్ విజిటర్ హరికృష్ణ, పారామెడికల్విదార్థులు మరియు ప్రజలు తదితరులు పాల్గొనారు.

## 21 ఏళ్ల వయస్సులోనే తొలి ప్రయత్నంలో సీఏగా అర్హత సాధించిన కుప్పం యువతి కోమ్మినేని హర్షిత



కుప్పం జూన్18మనం న్యూస్:కుప్పం పట్టణానికి చెందిన కోమ్మినేని హర్షితశ్రీ కోమ్మినేని బాలరామ మూర్తి గారి కుమార్తె, భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన వృత్తిపరమైన కోర్సులలో ఒకటైన చార్టర్డ్ అకౌంటెన్సీ సి ఏపరీక్షలో విజయం సాధించి చార్టర్డ్ అకౌంటెంట్‌గా అర్హత పొందింది.కేవలం 21 ఏళ్ల వయసులోనే హర్షిత ఈ ఘనతను సాధించడం విశేషం. అంతేకాకుండా, ఆమె మొదటి ప్రయత్నంలోనే * సీఏ ఫైనల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం ఆమె ప్రతిభ, కృషి, అంకితభావానికి నిదర్శనం.హర్షిత తన పాఠశాల విద్యను *ఏపీ మోడల్ స్కూల్, కుప్పంలో పూర్తి చేసి, అనంతరంకేజేసీ కె జె సిలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించింది. విద్యార్థి దశ నుంచే ఆమె అసాధారణ ప్రతిభ కనబరిచి జిల్లా టాపర్ మరియు రాయలసీమ టాపర్ గా గుర్తింపు పొందింది.హర్షిత విజయానికి ఆమె సోదరుడు సీఏ కోమ్మినేని కుషాల్ మార్గదర్శకత్వం ఎంతో తోడ్పడింది. సీఏ కుషాల్ గారు కూడా చార్టర్డ్ అకౌంటెన్సీ పరీక్షలనుమొదటి ప్రయత్నంలోనే ఉత్తీర్ణత సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆయన **కుప్పం మరియు బెంగళూరు కేంద్రాలుగా తన సొంత చార్టర్డ్ అకౌంటెన్సీ ప్రాక్టీస్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నారు తన అనుభవం, వృత్తి నైపుణ్యం, నిరంతర ప్రోత్సాహంతో హర్షితకు అన్ని దశల్లో మార్గనిర్దేశం చేసి ఈ విజయానికి తోడ్పడ్డారు.ఒకే కుటుంబంలో అన్నాచెల్లెళ్లు ఇద్దరూ చార్టర్డ్ అకౌంటెంట్లుగా అర్హత సాధించడం, అంతేకాక ఇద్దరూ తొలి ప్రయత్నంలోనే ఈ ఘనతను సాధించడం కుప్పం ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. హర్షిత సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, బంధువులు మరియు ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, "పట్టుదల, క్రమశిక్షణ, సరైన ప్రణాళిక, సమర్థవంతమైన మార్గదర్శకత్వం ఉంటే చిన్న వయసులోనే పెద్ద లక్ష్యాలను సాధించవచ్చని హర్షిత నిరూపించింది. ఆమె విజయం యువతకు ఆదర్శంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.కుప్పం, చిత్తూరు జిల్లా మరియు రాయలసీమ ప్రాంత ప్రజలు హర్షితకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## వినాయక స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి ఆర్కెరోజా



పూతలపట్టు జూన్ 18 మనంన్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి ఆర్కెరోజా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన ఆలయ సూపర్డెంట్లు వాసు, కోదండపాణి, ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, టెంపుల్స్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పప్పు మిల్లర్లతో టీటీడీ అదనపు ఈవో సమావేశం



తిరుమల, జూన్ 18, మనం న్యూస్: తిరుమలలో అన్నప్రసాదాల తయారీలో నాణ్యమైన పప్పు దినుసులను వినియోగించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన పప్పు మిల్లర్లతో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి గురువారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో టీటీడీకి అవసరమైన పప్పు దినుసుల నాణ్యత, పరిమాణం, సరఫరా తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. రోజువారీ అన్నప్రసాదాల తయారీలో శనగలు, పొట్టు తీసిన మినుములు, పొట్టుతో కూడిన మినుములు, కందిపప్పు, పెసరపప్పు, వేరుశెనగలు వంటి ఏడు రకాల పప్పు దినుసులను టీటీడీ వినియోగిస్తోందని అదనపు ఈవో తెలిపారు.గత కొన్నేళ్లుగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ద్వారా నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ పప్పు మిల్లర్ల నుంచి కూడా నాణ్యతతో పాటు అవసరమైన పరిమాణంలో పప్పు దినుసులు సరఫరా చేయాలని కోరారు.దీనికి స్పందించిన ఆంధ్రప్రదేశ్ పప్పు మిల్లర్ల ప్రతినిధులు, ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులకు మహా యజ్ఞంగా అన్నప్రసాదాలు అందిస్తున్న టీటీడీ సేవలో భాగస్వాములై, నాణ్యమైన పప్పు దినుసులను సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.అనంతరం పప్పు మిల్లర్ల నుంచి పప్పు దినుసుల కొనుగోలుకు ఉన్న పారదర్శకమైన విధానాలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదనపు ఈవో ఆదేశించారు.ఈ సమావేశంలో అన్నప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర, వేర్ హౌసింగ్ డిప్యూటీ ఈవో శ్రీమతి పద్మావతి, జనరల్ మేనేజర్ (ప్రొక్యూర్‌మెంట్) ఉమాశంకర్, పోటు ఏఈవో మునిరత్నం,క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలు పప్పు మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు మాజీ సర్పంచి వారి ఆధ్వర్యంలో బిఎల్ఓ పై అవగాహన...




బంగారుపాలెం జూన్ 18 మనం న్యూస్. మండల కేంద్రమైన తగ్గువారు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో బిఎల్ఓ పై మాజీ సర్పంచి వాణి ప్రియ. వైయస్సార్ పార్టీ యూత్ అధ్యక్షులు జగదీష్. మైనార్టీ యువ నాయకుడు ముబారక్. పలువురు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తగ్గువారు పల్లి గ్రామపంచాయతీ ఇంటింటికి తిరిగి బి ఎల్ ఓ పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల వరకు. పుంగనూరు శాసనసభ్యులు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో. మాజీ పొత్తుల పట్టు శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ . పార్టీ కేంద్రం కార్యాలయం ఆదేశాలు ప్రకారం పూతలపట్టు నియోజక వర్గం పార్టీ సమన్వయకర్త Dr. సునీల్ కుమార్ గారి ఆద్వర్యం SIR కార్యక్రమం లో బంగారు పాళ్యం మండలం తగ్గువారి పల్లి గ్రామ పంచాయితీ BLA లు నియమితులైనా తగ్గువారిపల్లి మాజీ సర్పంచ్ వాణి ప్రియా, తగ్గువారిపల్లి Youth leader జగదీష్,తగ్గువారిపల్లి మైనారిటీ లీడర్ ముభారక్ లు గ్రామ లో BLO తో కలిసి ప్రతి ఓటరు నీ కలిసి, అన్ని ఎన్యూమరేషన్ ఫామ్ లో వారి వివరములు సరిగా వ్రాయించి, ఎలాంటి పొరబాట్లు లేకుండా అన్ని దెగ్గర ఉండి క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతూ ఉంది

## బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు

● అతిథి గృహంలో వారికి ఘన సన్మానించిన కార్యక్రమం

● ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్



కుప్పం జూన్18 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కె.జి. వెంకట పద్మలత కుప్పం విచ్చేసిన సందర్భంగా ఆర్&బీ అతిథి గృహంలో వారికి ఘన స్వాగతం పలికి సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గంలోని విద్య, బాలల సంక్షేమం మరియు ఇతర అభివృద్ధి అంశాలపై వారితో చర్చించడం జరిగింది . బాలల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి అభిప్రాయాలు పంచుకోవడం జరిగింది.

## నిరుపేద కుటుంబం శివప్ప అంతక్రియల ఖర్చుకు 10,వేలుఆర్థిక సహాయం చేసిన కార్యక్రమం

● యూనిట్ ఇంచార్జ్ అప్పు ముకేశ్



కుప్పం జూన్18 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ కొత్తపేట ఇందిరా కాలనీ15 వ వార్డులో కాపురం ఉండు శివప్ప నిన్నటి దినం అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద అయినా శివప్ప అంతక్రియల ఖర్చుకు గాను 10,వేలురూపాయలు తన సొంత నిధులను కొత్తపేట యూనిట్ ఇంచార్జ్ అప్పు ముకేశ్, తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి తరపున ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 15 వార్డువ పార్టీ అధ్యక్షులు t.సుకుమార్ బూత్ ఇంచార్జ్ రాహుల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు* వారు మాట్లాడుతూ పేద ప్రజలకు తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడు అండగా ఉంటారని తెలిపారు

## బంగారుపాళ్యం మండలం గొల్లపల్లి గ్రామంలో "కేత్ బచావో అభియాన్"



బంగారుపాళ్యం జూన్ 18 మనం న్యూస్. మండలంలోని 170 గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గురువారం రాష్ట్ర వ్యవసాయ వ్యవసాయ మంత్రి శాఖ జాతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి సూచనల మేరకు రైతులకు రసానిక ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రము, కలికిరి ఆధ్వర్యంలో కేంద్ర మరియు రాష్ట్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి సూచనల మేరకు బంగారుపాళ్యం మండలం 170 గొల్లపల్లి లో "కేత్ బచావో అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ కె. శివ శంకర్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, ఏపీ సీఎం , చిత్తూర్ వారు మాట్లాడుతూ రైతులకు సహజ వ్యవసాయం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి జీవామృతం, సేంద్రియ ఎరువులు వంటి సహజ వనరుల వినియోగం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. సహజ వ్యవసాయం వల్ల ఉత్పత్తి వ్యయాలు తగ్గి, నేల సారం పెరిగి, సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుందని శాస్త్రవేత్తలు వివరించారు.వజంత, సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధన స్థానం, పెరుమాళ్ళపల్లి వారు మాట్లాడుతూ సహజ వ్యవసాయ పద్ధతుల్లో చిరుధాన్యాల (మిల్లెట్స్) సాగు ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. చిరుధాన్యాలు తక్కువ నీటితో సాగు చేయవచ్చు, నేల ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయి మరియు వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటాయి. సహజ వ్యవసాయంలో చిరుధాన్యాల సాగు ద్వారా ఉత్పత్తి వ్యయాలు తగ్గడంతో పాటు పోషక విలువలు అధికంగా ఉన్న ఆహారాన్ని ఉత్పత్తి చేయవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు.శ్రీ సోమ శేఖర్ బాబు, శాస్త్రవేత్త , కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి వారు మాట్లాడుతూ రైతులు లోతు దుక్కులు, విత్తన శుద్ధి, కంచె పంటలు, పంట మార్పిడి, పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులు మరియు జీవ శిలీంద్రనాశినులను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. జిల్లా వనరుల కేంద్రం, వ్యవసాయ అధికారిణి శ్రీమతి మాధవి గారు మాట్లాడుతూ భూసార పరీక్షల ప్రాముఖ్యతను గురించి వివరించారు. శ్రీమతి భారతి గారు, మండల వ్యవసాయ అధికారిణి, బంగారుపాళ్యం మాట్లాడుతూ మండలంలో రైతులకు అమలవుతున్న ప్రధాన వ్యవసాయ పథకాలు గురించి వివరించారు. ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని, పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఏపీ ఏ ఎల్ ఎం ఎస్. 2.0 ద్వారా యూరియా సరఫరా జరుగుతుందని తెలియజేశారు.

# కుప్పం రైల్వే స్టేషన్లో మెరుగైన రైలు అనుసంధానం, వందే భారత్ స్టాపేజ్

- బెంగళూరు మరియు విజయవాడకు అదనపు
- రైళ్లు, మరియు పుష్-పుల్ రైళ్ల సమయాలను ఆప్టిమైజ్ చేయాలని వినతిపత్రం
- బిజెపి పార్టీ కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ తులసి నాథ్



కుప్పం జూన్18 మనం న్యూస్: కుప్పం సంబంధించి పరిసర ప్రాంతాల ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న రవాణా సమస్యల పట్ల మీ దృష్టిని ఆకర్షించడానికి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ తులసినాథ్ లేఖ రాస్తున్నారు కుప్పం కర్ణాటక మరియు తమిళనాడు సరిహద్దులో వ్యూహాత్మకంగా ఉన్న ఒక పట్టణం. ఇది అనేక వృత్తి విద్యాకళాశాలలతో ఒక విద్యా కేంద్రంగా పనిచేస్తూ, భారీ సంఖ్యలో రోజువారీ కార్మికులు, వ్యవసాయ వర్గం మరియు వాణిజ్య వ్యవస్థకుమద్దతునిస్తుంది.మన జనాభాలో గణనీయమైన భాగం తమ దైనందిన జీవనోపాధి మరియు విద్య కోసం రైల్వే నెట్వర్క్ ఎక్కువగా ఆధారపడిఉన్నారు. అయితే, ప్రస్తుత రైలు అనుసంధానం ప్రజలపెరుగుతున్న అవసరాలకు తగినంతగా సరిపోవడం లేదు.కుప్పం నివాసితులు, విద్యార్థులు మరియు నిత్య ప్రయాణికుల తరపున, మీ తక్షణ మరియు అనుకూలమైన పరిశీలన కోసం బెంగళూరు-విజయవాడ మార్గంలో వందే భారత్ ఎక్స్ప్రెస్ స్టాపేజ్: వందే భారత్ ఎక్స్ప్రెస్ ప్రవేశపెట్టడం హై-స్పీడ్ప్రయాణానికి ఒక చారిత్రాత్మక ముందడుగు. కుప్పం యొక్క కీలకమైన భౌగోళిక స్థానం మరియు రాష్ట్ర రాజధానికి ప్రయాణించేవ్యాపార ప్రయాణికులు, నిపుణులు, ప్రజాప్రతినిధుల అధిక సంఖ్యను దృష్టిలో ఉంచుకుని,బెంగళూరు-విజయవాడ వందేభారత్ ఎక్స్ప్రెస్కు కుప్పంలో ఒక అధికారిక స్టాపేజ్ ఏర్పాటు చేయడం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. విజయవాడకు మెరుగైన కనెక్టివిటీ, డైరెక్ట్ రైళ్లు: ప్రీమియం సర్వీసులు మినహా, విజయవాడ మార్గం ద్వారా కోస్తాఆంధ్రకు మొత్తం కనెక్టివిటీ పరిమితంగానే ఉంది. ఈ మార్గంలో కొత్త ఎక్స్ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టడం లేదా ప్రస్తుతం నడుస్తున్న రైళ్లకుప్రత్యేక స్టాప్లను ఏర్పాటు చేయడం వల్ల రాజధాని ప్రాంతానికి ప్రయాణం బాగా సులభతరం అవుతుంది.పుష్-పుల్ రైళ్ల ఫ్రీక్వెన్సీని పెంచడం మరియు క్రమమైన సమయాలను కేటాయించడం: బెంగళూరుకు ప్రస్తుతం నడుస్తున్న పుష్-పుల్ తీవ్రమైన రద్దీ ఉంది. అత్యంత అనుకూలమైన రద్దీ సమయాలలో (ఉదయం 9 గంటలకు) అదనపు సర్వీసులను షెడ్యూల్ చేయాలని బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తులసినాథ్ వినతిపత్రం సమర్పించారు

# కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మట్, ఐఏఎస్ క్షేత్రస్థాయి పర్యటన



కుప్పం జూన్18 మనం న్యూస్రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు కుప్పం ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించిన కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మట్, ఐఏఎస్ పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటననిర్వహించారు.మొదటగా చిన్నరిదొడ్డి మరియు గోకర్లపల్లి గ్రామాల్లో భూ సమస్యలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. స్థానిక రైతులు, గ్రామస్తుల నుంచి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో చర్చించారు. భూ సంబంధిత సమస్యలను నిబంధనలకు అనుగుణంగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం కుప్పం ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కడ ప్రాజెక్ట్ డైరెక్టర్, నూతనంగా నిర్మాణంలో ఉన్న సీటీ స్కానింగ్ సెంటర్ భవనం పనులను పరిశీలించారు. ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో చేపడుతున్న ఈ నిర్మాణ పనులను నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఇదే సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో చేపడుతున్న సుందరీకరణ పనులను కూడా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు పరిశుభ్రమైన, వాతావరణం కల్పించే విధంగా పనులు చేపట్టాలని సూచించారు. పచ్చదనం పెంపు, పరిశుభ్రత మరియు రోగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు.తదుపరి కృష్ణదాసనపల్లి గ్రామంలో ఏర్పాటు కానున్న శ్రేష్ఠ రిన్యూవబుల్స్ బయోగ్యాస్ పరిశ్రమ స్థలాన్ని సందర్శించి భూమి లెవెలింగ్ పనుల పురోగతిని సమీక్షించారు. కుప్పం ప్రాంతంలో హరిత ఇంధన ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణ మరియు స్థానిక ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడనున్న ఈ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని అధికారులకు, సంస్థ ప్రతినిధులకు సూచించారు.ఈ సందర్భంగా కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మట్, ఐఏఎస్ మాట్లాడుతూ కుప్పం ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు మరియు ఉపాధి అవకాశాలు కల్పించే అన్ని ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కుప్పంలో హాకీ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు కసరత్తు



కుప్పం జూన్18 మనం న్యూస్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మార్గదర్శకత్వంలో కుప్పం నియోజకవర్గంలో హాకీ క్రీడాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఎస్ ఏ ఏ పి డైరెక్టర్, అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి, రెండుసార్లు ఒలింపియన్, ఆసియా క్రీడల్లో రజత పతక విజేత, కామన్వెల్త్ క్రీడల్లో కాంస్య పతక విజేత శ్రీమతి రజిని కుప్పం పర్యటన నిర్వహించారు. పర్యటనలో భాగంగా ఆమె కుప్పంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, హాకీ శిక్షణ కేంద్రం స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు, క్రీడా మైదానాలు, విద్యార్థుల ఆసక్తి తదితర అంశాలను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో హాకీ ప్రతిభను వెలికితీసి వారికి ఉన్నత స్థాయి శిక్షణ అందించడమే ఈ కేంద్రం లక్ష్యమని తెలిపారు.అనంతరం శ్రీమతి రజిని, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కడా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మత్ , ఏపీఎస్ఆర్టీసీ వైస్-చైర్మన్ శ్రీ పి.ఎస్. మునిరత్నం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధి, హాకీతో పాటు ఇతర క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించే కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి డి ఎస్ డి ఓ భాస్కర్ సీనియర్ కోచ్ ప్రసన్న కుమార్ రెడ్డి స్పోర్ట్స్ కోఆర్డినేటర్ మహేష్ గారు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు. హాకీ శిక్షణ కేంద్రం ఏర్పాటుతో కుప్పం ప్రాంతం నుంచి మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తయారవుతారని పాల్గొన్న వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్ డిఎస్ఎస్ పనులు వేగవంతం

- ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి



తిరుపతి, జూన్ 18:ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం శ్రీ సత్యసాయి జిల్లాల్లో పునర్వ్యవస్థీకరణ విద్యుత్ పంపిణీ పథకం (ఆర్ డి ఎస్ ఎస్) కింద జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని ఆ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. ఏపీ ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం ఆర్ డి ఎస్ ఎస్ పనులపై సంస్థ అధికారులు, కాంట్రాక్టర్లతో సీఎండి శివశంకర్ లోతేటి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ సంస్థ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేసేందుకు వీలుగా వివిధ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని సంస్థ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనుల నిర్వహణలో కాంట్రాక్టర్లకు సమస్యలు ఎదురైన సంధర్భాల్లో వెంటనే సంస్థ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ పనులను సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ (ప్రాజెక్ట్స్) జే. రమణాదేవి, జనరల్ మేనేజర్లు సుబ్బారావు, శ్రీనివాసులు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు రాఘవేంద్రం, చంద్రశేఖర రావు, అమర్ బాబు, ప్రదీప్ కుమార్, సుధాకర్, శేషాద్రి శేఖర్, మోజెస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యపై గుండిశెట్టిపల్లె పర్యటించిన ఎంపీడీవో



శాంతిపురం మండలం జూన్ 18 మనం న్యూస్:మం డలములోని 30 సొన్నేగానిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని గుండిశెట్టిపల్లె గ్రామంలో త్రాగునీటి సమస్య అధికముగా వున్నదని గ్రామస్తుల ద్వారా వచ్చిన ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో ఎంపీడీఓ పర్యటన చేశారు. ఈ సంధర్భముగా ఎంపీడీఓ ఏపీ ఆర్ కుమార్ మాట్లాడుతూ గుండిశెట్టిపల్లె గ్రామంలోని వడ్డివాని కుంట చెరువులో వున్న ప్రభుత్వ బోరును పరిశీలించారు. ప్రస్తుతము వున్న బోరు రిపేరు చేయలేని దుస్థితిలో వుందని, నూతన బోరు మోటారు, స్టాటరు, పైపులకు ప్రతి పాదనలు పంపి, సమస్యను పరిషరిస్తామని ఎంపీడీఓ తెలిపారు. అప్పటి వరకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసి నీటి సమస్య రాకుండా చూస్తామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్ అనసూయ, మంజూనాథ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై రాజకీయ పార్టీలతో 20న సమీక్ష సమావేశం:కలెక్టర్ సుమిత్ కుమార్,



చిత్తూరు, జూన్,18 మనం న్యూస్:పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ సంబంధిత అంశాలపై రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించేందుకు జిల్లా స్థాయి సమీక్ష సమావేశం ఈనెల 20వ తేదీన కలెక్టరేట్ కార్యాలయంలోనిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్, ఓ ప్రకటనలు తెలిపారు.ఈ సమావేశం 2026 జూన్ 20వ తేదీ శనివారం ఉదయం 10.00 గంటలకు చిత్తూరులోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలోనిర్వహించబడుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశానికి జిల్లాలోని పార్లమెంట్ సభ్యులు (ఎంపీలు), శాసనసభ సభ్యులు (ఎమ్మెల్యేలు), గుర్తింపు పొందిన అన్ని జాతీయ రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరై పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు సంబంధించి తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు.అదేవిధంగా జిల్లాలోని అన్ని ఎన్నికల నమోదు అధికారులు ఎన్నికల ఉప తహసీల్దారులు/ఎన్నికల డిప్యూటీ తహసీల్దారులు కూడా ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.ఎన్నికల ప్రక్రియను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని, అందరూ ఈ సమావేశంలో పాల్గొని తమ సూచనలు అందించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ గురువారం ప్రకటనలు తెలిపారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇంట విషాదం

- దశ దిన కర్మ క్రియలకు హాజరైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



తిరుపతి రూరల్ జూన్ 18 మనంన్యూస్:చంద్రగిరి నియోజక వర్గం పరిధిలోని తిరుపతి రూరల్, పాకాల మండలంకు చెందిన పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇంట విషాదం చోటు చేసుకుంది. ముందుగా రణధీర్ పురం పంచాయతీకి చెందిన చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు తుంటి సుధా యాదవ్ తండ్రి రిటైర్డ్ టీటీడీ ఉద్యోగి తుంటి వెంకటయ్య ఇటీవల మృతి చెందారు. ఆ ఇంట జరిగిన దశ దిన కర్మ క్రియలకు హాజరైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆయన చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సి.గొల్లపల్లి గ్రామంలోని మాజీ వార్డు సభ్యులు బి. పుండరీకం తల్లి క్రిష్ణమ్మ ఇటీవల మరణించడంతో ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే పాకాల ఎంపీటీసీ సురేఖ ఇటీవల మృతి చెందడంతో ఆ ఇంటి దగ్గర జరిగిన దశ దిన కర్మ క్రియలకు హాజరై నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెంట స్థానిక పార్టీ నాయకులు హాజరయ్యారు.

## మునిసిపాలిటీ కి సంబంధించిశాంతి లేఅవుట్లో నూతన విద్యుత్ సౌకర్యాల ఏర్పాటు



కుప్పం జూన్18 మనం న్యూస్:కు ప్పం మున్సిపాలిటీ సంబంధించి 11వ క్లస్టర్ పరిధిలోని చిన్నకురబపల్లి శాంతి లేఅవుట్లో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు నూతన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ప్రాంతంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులు చేపట్టినట్లు 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, రెస్కో డైరెక్టర్ శివ దేవర్ తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ సౌకర్యాల వల్ల స్థానిక ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందడంతో పాటు భవిష్యత్ అవసరాలకు కూడా ఉపయోగపడనుంది. ప్రజల సమస్యలను గుర్తించి దశలవారీగా మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని నాయకులు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. కుప్పం ప్రాంతంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ భాస్కర్, సాయికుమార్, బూత్ ఇంచార్జ్ ఉమశంకర్,రెస్కో సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## బాలలపై లైంగిక దాడి నేరం: సూపర్వైజర్ లు

పిచ్చాటూరు జూన్ 18 మనం న్యూస్:బాలలపై లైంగిక దాడికి పాల్పడితే ఫోక్సో కేసు తప్పదని తద్వారా జీవితం సర్వనాశనం కావడం తధ్యమని అంగన్వాడీ సూపర్వైజర్లు భ జా వతి, సుమతీలు తెలిపారు. గురువారం వెంగళత్తూర్ అంగన్వాడి కేంద్రంలో లైంగిక నేరాలు అరికట్టడం బాలల హక్కులను పరిరక్షించడం పై అవగాహన సదస్సు జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత చట్టాల ప్రకారం ఫోక్సో కేసు నమోదు అయితే జీవిత ఖైదు తప్పదని హెచ్చరించారు. అనంతరం గ్రామంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మణికంఠ అంగన్వాడీ టీచర్స్ జ్యోతి, రూత్ మేరీ తదితరులు పాల్గొన్నారు .

## చైతన్య స్వచ్ఛంద సంస్థలో విద్యార్థులు మరియు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం



మదనపల్లె, జూన్ 18,మనం న్యూస్: విద్యార్థులు, వృద్ధులకు అన్నదానం – ఉచిత మందుల పంపిణీహ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ ఆదినారాయణ ఆధ్వర్యంలో చైతన్య స్వచ్ఛంద సంస్థలో విద్యార్థులు మరియు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ డాక్టర్ ఆదినారాయణ సమాజంలో నిరుపేదలు, వృద్ధులు, అనాథ విద్యార్థులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. విద్యార్థులకు పోషకాహారం అందించడం, వృద్ధుల ఆరోగ్య సంరక్షణకు తోడ్పాటు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఏ కవితా రాణి మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ కమిషన్ ద్వారా విచ్చేసిన సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా విజిలెన్స్ డైరెక్టర్ డాక్టర్ వన్నప్ప, మెడికల్ డైరెక్టర్ అంజాద్ భాష, మంజునాథ్, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ రాజు కండ్రిగలో వంతెన ను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే.



పిచ్చాటూరు జూన్ 6 మనం న్యూస్:మండలంలోని నారాయణరాజు కండ్రిగ వద్ద అరుణానది పై 4.45 కోట్ల నిధుల వ్యయంతో నూతనంగా నిర్మితమైన వంతెనను గురువారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిచ్చాటూరు మండలా నికి చెందిన 36 గ్రామాల ప్రజలు వంతెన నిర్మాణంతో కేవలం రెండు కిలోమీటర్ల దూరంతో నాగలాపురం పట్టణం చేరుకోవడంతోపాటు తిరుపతి చెన్నై జాతీయ రహదారిని చేరుకోవచ్చు అన్నారు. బ్రిడ్జి లేకుంటే 30 కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సి వస్తుందని తెలిపారు. దీంతో ఈ ప్రాంత వాసుల చిరకాల స్వప్నం నెరవేరింది అన్నారు. అంతకుముందు అరుణ నదిలో ద్వారకా నగర్ వద్ద 9 కోట్ల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న కాజ్ వే ను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ మధుసూదన్ డి ఈ గోపాల్ ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళంగోవన్ రెడ్డి, ఎంపీడీవో మహమ్మద్ రఫీ తహసిల్దార్ చంద్రబాబు నాయుడు నాయకులు పద్దు రాజు, సుమాంజలి, సెల్వ కుమార్, సురేష్, వెంకటరత్నం నాయుడు, తదితరులు పాల్గొన్నారు .

## పిల్లలుపుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రయంలో అన్నదానం



కార్వేటి నగరం. మనం న్యూస్. జూన్18: కార్వేటినగరం నుండి సి. కనిష్క మరియు వి. కిమియా వీరిద్దరి మూడవ పుట్టినరోజు సందర్భంగా కనిష్క తండ్రి సి. హేమంత్ తల్లి వి. శైలజ, వి. కిమియా తండ్రి వి.వేలయుధం, తల్లి నీరజ రాస్ వృద్ధాశ్రమం నందుఅన్నదాన పండ్లు స్వీట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వి. వెంకటేష్ ,చంద్రకళ, వి. గంగాధర్, స్పందన వృద్ధులు సూపర్వైజర్ ప్రకాష్ పాల్గొనడం జరిగినది.

## ఆకుల సుబ్రమణ్య శెట్టికి ఘన నివాళి వృద్ధాశ్రమంలో అన్నదానం



కార్వేటి నగరం. మనం న్యూస్. జూన్ 18: సి.డి. కండ్రిగ పంచాయతీకి చెందిన కీ.శే. ఆకుల సుబ్రహ్మణ్యం శెట్టి గారి 21వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఆకుల సుబ్రహ్మణ్యం గారు టి.కే. ఎం.పేట సి.డి కండ్రిగ పంచాయతీకి 31 సంవత్సరములు సర్పంచ్ గా ఉండి ఏనలేని సేవ చేయడం జరిగినది. ఆయన జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రాస్ వృద్ధాశ్రమం నందు అన్నదానం పండ్లు స్వీటు ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ మండల అధ్యక్షులు ఆకుల గోపి బి.ముని మందడి,లక్ష్మిపత్తిరెడ్డి, ఏ. సుబ్రహ్మణ్యం బి. వెంకటేస్, ఎస్ .సుబ్రహ్మణ్యం బి. సురేష్. ఈ కార్యక్రమంలో వృద్ధులు సూపర్వైజర్ ప్రకాష్ పాల్గొనడం జరిగినది.